


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 28 జూన్ 2025 5 పేజీలు




### ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటుతో

# ప్రయోజనాలు ఎన్నో......



## - ఆశల పల్లకిలో అన్నదాతలు
## - సుదీర్ఘ పోరాటం అనంతరం పసుపు బోర్డు ఏర్పాటుకు అనుమతులు

**సూర్య వేల్పూర్**

పసుపు రైతుల జీవితాల్లో వెలుగు నింపాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నిజామాబాదులో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమైన విషయమని రైతులు ఆశల పల్లకిలో ఉన్నారు. ఈనెల 29వ తేదీన, నిజామాబాద్ లోని ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించడానికి విచ్చేయుచున్న సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాకు మంజూరు కావడంపై కొన్ని సమయాలు రాజకీయ రంగు పులుముకున్న చివరికి నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రయత్నాలు ఫలించి పసుపు కేంద్రాన్ని నిజాంబాద్ జిల్లాకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పసుపు బోర్డు ఏర్పాటుకు మొగ్గు చూపారు. పసుపు బోర్డు ఏర్పాటు కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు మంజూరు చేయాలని కోరినప్పటికిని నిజాంబాద్ జిల్లాకే బోర్డు ఏర్పాటు చేయడం రైతుల అదృష్టంగానే భావించవచ్చు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ లోని పసుపు రైతులకు ఒక ప్రధాన డిమాండ్ గా ఉన్న సంగతి తెలిసిందే, అయితే పసుపు బోర్డు పోరాటం 2019 లోక్ సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అప్పటి ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు కుమార్తె కే కవితను ధర్మపురి అరవింద్ ఓడించి పసుపు బోర్డు తీసుకు వస్తానని రైతులకు భరోసా కల్పిస్తూ బాండ్ పేపర్ రాసి ఇచ్చి దాన్ని నిలబెట్టుకునే దిశగా పోరాటం చేసి సాధించిన ఘనత అరవింద్ కి దక్కింది. పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రకటించడమే కాదు, తగినన్ని నిధులు కూడా మంజూరు చేయాలని ప్రస్తుతం పసుపు కు మద్దతు ధర లేనందున బోర్డు ఏర్పాటు అనంతరం మద్దతు ధర కోసం ప్రయత్నాలు సఫలీకృతమయ్యేలా పోరాటం చేయాల్సిన అవసరం అరవింద్ భుజాలపై భారం ఉన్నట్టే భావించాలి. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో ప్రధాని మోదీ పాలమూరు గర్జనలో పసుపు బోర్డు గురించి ప్రకటన చేసి 2023లో అక్టోబర్ నెలలో గెజిట్ జారీ చేసింది. కానీ కాగితాలకే పరిమితం అయ్యాయి తప్ప ఇంకా ముందు కదల్లేదు. చివరకు ఇన్నాళ్లకు నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. 2017 సంవత్సరంలో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు కోసం మోదీని కలిశారు. 2018లో సురేష్ ప్రభు స్పైసెస్ డెవలప్మెంట్ పార్కును ప్రకటించారు. 2018 లో పసుపు బోర్డు ఎన్నికల అంశంగా మారింది. టిఆర్ఎస్ తరఫున లోక్ సభకు పోటీ చేసిన కవితకు వ్యతిరేకంగా 178 మంది రైతులు ఎంపీ స్థానానికి నామినేషన్ వేశారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచేది లేకుండా బిజెపి ఎంపీగా గెలిచిన తర్వాత పసుపు బోర్డు తీసుకురాకపోతే రాజీనామా చేస్తా అరవింద్ మాటలు రైతుల్లో నమ్మకాన్ని పెంచాయి. చివరకి ధర్మపురి అరవింద్ భారీ మెజారిటీతో గెలుపొంది పసుపు బోర్డు కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచి 2020 జనవరిలో స్పైసెస్ బోర్డు రీజనల్ ఆఫీసును నిజాంబాద్ లో ఏర్పాటు చేయించారు. (మిగతా 2లో)

### ఉత్తమ ఫలితాల సాధన కోసం

# మెరుగైన విద్యా బోధన

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
## - పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో,



కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. (మిగతా 2లో)

### నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# సానిటరీ విభాగంలో సగానికి పైగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది

## - రెగ్యులర్ అధికారి లేక ఇబ్బందులు...

**సూర్య మోపాల్,**

నగరంలో వర్షం వచ్చిందంటే వ్యాధుల పట్ల అప్రమత్తత ఎంతో అవ సరం. ప్రధానంగా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి.ఇలా వుండాలంటే ప్రజలతో పాటు నగర పాలక సంస్థలోని (ఎంహేచ్వో ) సానిటరీ విభగం ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుంది.కాని నిజామాబాద్ నగర పాలక సంస్థ లో రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. గత రెండు నెలలుగా డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, పోస్టులు ఖాళీగా ఉన్నాయి.మంగళవారం ఆ రెండు పోస్టులు భర్తీ చేశారు. కానీ గత రెండు సంవత్సలనుండి ఖాళీగా ఉన్న మున్సిపల్ వైద్యాధికారి పోస్ట్ మాత్రం భర్తీ చేయలేదు. ప్రజా ఆరోగ్యాన్ని పర్యవేక్షించే పోస్టులను ఇన్ ఛార్జి బాధ్యతలు అప్ప చెప్పారు. రాష్ట్రంలోనే అతి పెద్ద కార్పొరేషన్లలో నిజామాబాద్ ఒకటి సుమారు నాలుగు లక్షల మంది నివసిస్తున్నారు. ఇంత ప్రచుర్యం ఉన్న గత రెండేంళ్లుగా (ఎంఎచ్ వో ) నియమించలేదు. బల్దియా పరధిలో మొత్తం ఎనిమిది మంది సానిటరీ ఇన్స్పెక్టర్ లు ఉన్నారు. ఇందులో రెగ్యులర్ ముగ్గురు కాగా ఐదు గురు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగుల్లోను ఒకరికి శునకాల నియంత్రణ విభాగం, మరొక్కరికి డంపింగ్ యార్డ్ అదనపు బాధ్యతలు అప్ప జెప్పారు.దింతో పూర్తి స్థాయిలో పనులు జరగడం లేదని అప వాదం ఉంది. (మిగతా 2లో)



# పూరిజగన్నాథున్ని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పూరిజగన్నాథ రథోత్సవానికి ముఖ్యఅతిథులుగా లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనా రాయణ పాల్గొనడం జరిగింది. శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో దిష్టితీసి రాతయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రాథోత్సవాన్ని తలపించేల మన ఇందూర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరిజగన్నాథుని రథయాత్రకు దర్శించుకోలేని భక్తులకు ఇందూర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారని అన్నారు.శ్రీకృష్ణ తత్వాన్ని, మహా భగవత్ సమస్త మానవాళి జీవనానికి గల ప్రాముఖ్యతను గత వారం రోజులుగా భక్తులకు భా సప్తాహం ద్వారా తెలియజేశారని అన్నారు.శ్రీకృష్ణుడు సకల శుభాలను అందించి భక్తుల కష్టాలను తీర్చేటటువంటి స్వామి నకు దర్శనమిస్తారని అన్నారు. కలియుగంలో పూరిజగన్నాథుని రూపంలో స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నారని ఆ థయాత్రలో స్వామిని దర్శించుకోవడం రథసేవ చేయడం మహా భాగ్యమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పూరిజగన్నాథుని అనుగ్రహంతో సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కేంద్రప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుందని అన్నారు అందులో భాగంగా పూరి జగన్నాథ్ ఆలయా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందూర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మాణానికి స్థలం మరియు ఆలయ నిర్మాణనికి సహకరిస్తానని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ప్రముఖ న్యాయ వాది కృపాకర్ రెడ్డి,సిద్ద బలరామ్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## ఇందూరులో పసుపు బోర్డు ఏర్పాటుతో ప్రయోజనాలు ఎన్నో

(మొదటి పేజీ తరువాయి)

**- పసుపు బోర్డు వల్ల ఉపయోగాలు**

అన్ని సుగంధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపు పైనే పనిచేసే ఈ కొత్త బోర్డు పసుపు పంటపై పరిశోధన మార్కెట్ పెంచడం కొత్త మార్కెట్ సృష్టించడంపై పనిచేస్తుంది. కొత్త వంగడాలని కనిపెట్టడం, తెగుళ్ల నివారణకు, పని చేయడం యాంత్రికరణ, రైతులకు సూచనలు, మార్కెటింగ్ పెంచడము, నాణ్యత పెంచడం వంటి పనులపై ఈ బోర్డ్ శ్రద్ధ పెడుతుంది . ఇప్పటికే నిజాంబాద్ జిల్లాలోని కమ్మర్పల్లి మండలంలో పసుపు పరిశోధన కేంద్రం విషయంలో రైతులకు అవగాహన పెరిగింది.

**- మద్దతు ధర కావాలి**

నిజాంబాద్ జిల్లాకు పసుబోర్డు ప్రయత్నిస్తామని చాలాసార్లు అన్నాక మొత్తానికి ప్రకటించారు. అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్న విషయమే అయితే బోర్డు ప్రకటించడమే కాదు పసుపు కు మద్దతు ధర కల్పించి రైతులను ఆర్థికంగా పటిష్టంగా చేస్తే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

**- పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ బిడ్డేనే**



ఇట్టి పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన అనంతరం మన తెలంగాణ ముద్దుబిడ్డ అంకాపూర్ వాసి పల్లె గంగారెడ్డిని చైర్మన్గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ముఖ్యంగా అంకాపూర్ అంక్సాపూర్ కమ్మర్పల్లి మోర్తాడ్ బాల్కొండ భీంగల్ తదితర పూర్వ మండలాలలో పసుపు పంట సమృద్ధిగా ఉండటంతో మన రైతు బిడ్డకే పసుపు చైర్మన్‌గా నియమిం చడం హర్షించదగ్గ విషయం.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపీడీవో నరేష్ లింగంపేట్**

**సూర్య, లింగంపేట్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో నరేష్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రై డే ఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి ఉద్యోగులతో కలసి ఇంటింటికి తిరుగుతు ఇంటి పరిసరాల చుట్టు శుభ్రంగా ఉంచుకుంటు కుండీలు, పాత టైర్లలో నిల్వ నీరు ఉంచుకోవద్దని వారికి అవగాహన కల్పించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,నర్సరీని పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి ఇండ్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు.వీరి వెంట ఏపిఎం చామంతుల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడీ టీచర్ హసీనా,ఆశ వర్కర్,రాజమణి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- మండల వైద్యాధికారి హేమిమాలి**

**సూర్య- బిక్కనూర్**



సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మండల వైద్యాధికారి హేమేమా సూచించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా పి హెచ్ సి పరిధిలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పలు గ్రామాలలో కుండీలలో నిల్వ ఉంచిన నీటిని తొలగింపజేశారు. వర్షాకాలం సందర్భంగా నీటి నిలువలు ఉంటే దోమలు వృద్ధి చెంది ప్రమాదకర డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలను పాటించి సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బందికి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యులు దివ్య, ప్రశాంత్, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎంలు హేమలత, శ్యామల, మంజుల, యాదమ్మ, మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## బోధన్ డిపోనుండి నూతన ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ప్రారంభం

**సూర్య బోధన్**



బోధన్ డిపో నుండి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ దిశగా నూతన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులు శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటా 15 నిమిషాలకు డిపో మేనేజర్ ఘనంగా ప్రారంభించారు. ఎక్స్ప్రెస్ బస్సులు బోధన్ నుండి బయలుదేరి నిజామాబాద్, జగిత్యాల్, ధర్మపురి, మంచిర్యాల్ మీదుగా సాగి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ చేరుకుంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం వీటి గమ్యస్థానాలు ప్రజలకు సమయం, అందుబాటులో ప్రయాణ సౌలభ్యాన్ని కల్పించేలా ఏర్పాటుచేయబడ్డాయి. ప్రాంత ప్రజల నుండి ఈ కొత్త సర్వీసులపై సానుకూల స్పందన లభిస్తోంది. ప్రత్యేకించి విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా నిలవనుంది. ఆర్టీసీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ఇది కీలక అడుగుగా భావించవచ్చు. ఈ సందర్భంగా డిపో అధికారులు మాట్లాడుతూ, ప్రయాణికుల స్పందనను బట్టి భవిష్యత్తులో మరిన్ని సర్వీసులు పెంచే అవకాశం ఉందని తెలిపారు.

## ఉపాధ్యాయుని అభినందించిన డిఈఓ..

**సూర్య- నవీపేట్**



మండలంలో గల శివతాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అభినందించారు. రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది మైసూర్ లో ఉంది మరియు ఇది దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పాండుచేరి అలాగే లక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతాల అవసరాలను తీరుస్తుంది. ఆర్ఐఈ అనేది ఉపాధ్యాయ విద్య కోసం ఒక ప్రాంతీయ వనరుల కేంద్రంగా పనిచేస్తుంది మరియు రాష్ట్రాల విధానాలను అమలు చేయడంలో సహాయపడుతుంది. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాల పర్యవేక్షణ మూల్యాంకనంలో సహాయపడుతుంది. ఆర్ఐఈ లకు అనుబంధంగా ప్రదర్శన బహుళార్ధక పాఠశాల కూడా ఉంది, ఇది ఉపాధ్యాయులను తయారు చేయడానికి ,పాఠశాల విద్యా ఉపాధ్యాయ విద్యలో వినూత్న పద్ధతులను ప్రయత్నించడానికి ఒక ప్రయోగశాలలగా పనిచేస్తుంది. ఇందులో తెలంగాణ నుండి 47 మంది ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన ముగ్గురిలో ఒకరు శివకుమార్. 30 రోజుల శిక్షణ ను విజయవంతంగా పూర్తి చేసి ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించడం అభినందనీయమని, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. ఈ శిక్షణ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా బోధించాలని కోరుతూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, అశోక్ నవీన్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడుని పరామర్శించిన జాగృతి యువజన నాయకుడు

**సూర్య, లింగంపేట్**



కామారెడ్డి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ ను శుక్రవారం తెలంగాణ జాగృతి యువజన రాష్ట్ర అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ పరామర్శించారు. లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన సంజీవ్ తండ్రి మామిడి సాయిలు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఆయన సంజీవ్ కుటుంబాన్ని ధైర్యం చెప్పి ఓదార్చారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మేకల రాములు, నాయకులు సందీప్ గౌడ్,భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య, నవీన్,మద్దికుంట సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధన కోసం మెరుగైన విద్యా బోధన

(మొదటి పేజీ తరువాయి)

పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సానిటరీ విభాగంలో సగానికి పైగా ఔట్ సోర్సింగ్ సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రజారోగ్యాన్ని కాపాడడం, ప్రజా ప్రదేశాల్లో పరిశుభ్రంగా ఉంచడం, మురుగునీటి వ్యవస్థను నిర్వహించడం, వ్యాదుల వ్యాప్తిని నివారించడం. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ప్రధాన విధి. అయితే ప్రస్తుతం వర్షకాలం కావడంతో వీటి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అలాగే హోట్సళ్లు, కల్తీ ఆహారం, తిను బండారాలపై నియంత్రణ పర్యవేక్షణ ఉంటుంది. కానీ నగరంలో ఇలాంటి తనిఖీలు చేపట్టిన దాఖలాలు తక్కువగానే ఉన్నాయి. ఒక్కటి, రెండు సార్లు జరిమానా విధించి చేతులు దులిపేసుకుంటున్నారు. రెగ్యులర్ అధికారి ఉండి, నిత్య పరివేక్షణ ఉంటేనే కల్తీ ఆహారాన్ని నివారించే అవకాశం ఉంటుంది. దీనికి తోడు కాలనీల్లో చెత్త చెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వెసులు బాటు ఉంటుంది.

**కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ :-**

ఎంఎచ్ వో, పోస్ట్ కోసం ఇప్పటికే సీడీఎం కు లేఖ రాశాం. ప్రజారోగ్యాన్ని కాపాడడం అందరి బాధ్యత, రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా విధులను సక్రమంగా నిర్వహించాల్సిందే, వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

### ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో

# చీకటి అధ్యాయానికి - 50 సంవత్సరాల ఫోటో ఎగ్జిబిషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజాస్వామ్య భారతదేశంలో చీకటి అధ్యాయానికి నేటితో 50 సంవత్సరాలు గడిచిందని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసిన జిల్లా బిజెపి పార్టీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ రావు, మురళీధర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున బీజేపీ జిల్లా కార్యాలయంలో నాడు జరిగిన ఆక్రందనల దృశ్యమాలిక ఎగ్జిబీషన్ నిర్వహించి అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే NVSS ప్రభాకర్ మాట్లాడుతూ





ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం అని, ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతగా వ్యవహరించిన తీరు అత్యంత దౌర్భాగ్యం అని అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నియంతృత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ జోహార్లు అని అన్నారు. దేశంలో ఇందిరా గాంధీ నియంత పాలనలో విధించిన ఎమర్జెన్సీకి యాభై సంవత్సరాలు పూర్తి అయ్యాయనీ అన్నారు. అతిథిగా విచ్చేసిన బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ జూన్ 15, 1975 ప్రజాస్వామ్యానికి పాతరేసి, నియంతృత్వం రాజ్యమేలిన రోజు దేశమంతా అధికార దాహమనే చీకటితో నిండిన రోజు స్వాతంత్ర్యాన్ని కాలరాసి, రాక్షసత్వం రాజ్యమేలిన రోజు వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధించిన "ఎమర్జెన్సీ" భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన దుర్దినం అని,ఎమర్జెన్సీ ఎత్తివేయుటకు పాటుపడి, రాజ్యాంగ విలువలను కాపాడుటకు జైళ్లలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరిం చుకుంటూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం అని పిలుపునిచ్చారు. అనంతరం ఎమర్జెన్సీ కాలంలో ఉద్యమంలో పాల్గొన్న రంజిత్ మోహన్, రాజిరెడ్డి లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు వర్ణతార బాణాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైల కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకులు వేణు, రవీందర్, లింగారావు,రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తపస్ కామారెడ్డిలో అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలి

**- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్**

**- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి- పులగం రాఘవరెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వాన్ని సరితగా తిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. తపస్ కామారెడ్డి జిల్లా శాఖ, కార్యవర్గ సమావేశం స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతు కామారెడ్డి జిల్లా శాఖ చేస్తున్నటువంటి కార్యక్రమల్ని ప్రశం




సించారు. ఈ సంవత్సరములో అత్యధిక సభ్యత్వమును నమోదు చేయాలని, తపస్ ఉపాధ్యాయులు హక్కుకోసమే కాదు బాధ్యతలు నిర్వర్తించుటలో ముందు ఉంటారని అన్నారు. ఇట్టి సమావేశములో జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పై పర్యవేక్షణకు సబ్జెక్ట్ టీచర్లను కాకుండా గతంలో మాదిరిగా డిప్యూటీ డి.ఈ.ఓలను అలాగే మండల స్థాయిలో ఏం.ఈ.ఓ 1 మరియు ఏం.ఈ.ఓ బి 2 నియమించాలని ప్రభుత్వం వద్ద పెండిగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ, PRC నివేదికను తెప్పించుకొని వేతన స్థిరీకరణ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, రాష్ట్ర బాద్యులు భాస్కర చారి, రామ చంద్ర,జిల్లా భాద్యులు సత్యనారాయణ, సంగమేశ్వర్, శ్యామ్, పవన్, లక్ష్మీపతి,ఆంజనేయులు తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విదేశీ వస్తువులను బహిష్కరించండి స్వదేశీ విధానాలు అవలంబించండి

**- క్షేత్ర సంఘటక్ జగదీష్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున SPR పాఠశాలలో "స్వదేశీ విధానాలు, స్వావలంభి భారత్ అభియాన్ లో విద్యార్థుల పాత్రపై" అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మధ్య క్షేత్ర సంఘటక్ జగదీష్ జీ విచ్చేసి విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ.. ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు విదేశీ వస్తువులు వాడుతూ స్వదేశీ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నామని తెలిపారు. చైనా, టర్కీ, అమెరికా వస్తువులు వాడొద్దని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారత్ 3వ ఆర్థిక దేశంగా ఎదగ



డానికి మనం వాడే వస్తువుల నుండి మొదలు కొని స్వదేశీ ఆర్థిక విధానాలు పాటించడమే శ్రేయస్కరమన్నారు. పరిశ్రమల్లో స్వదేశీ పరిజ్ఞానంతో స్వదేశీ ఉత్పత్తులు మరింతగా బయటకు రావాలని వివరించారు. పెద్ద పెద్ద మాల్స్ లో వస్తువులు కొనుగోలు చేయకుండా ఊర్లల్లో ఉండే దుకాణాల్లో వస్తువులు కొంటే స్వయం ఉపాధి పొందే వ్యక్తులను ప్రోత్సహించినట్లు అవుతాయని గుర్తు చేశారు. ఆన్లైన్ మార్కెటింగ్ లో పాతుకుపోయిన ఫ్లిప్కార్ట్, అమెజాన్, స్విగ్గి, జోమాటో విదేశీ కంపెనీలకు వంత పాడకుండా దగ్గరలోని దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మారుతి, స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత యువ ప్రముఖ్ డా.రాహుల్ కుమార్, రిటైర్డ్ లెక్చరర్ రణజీత్ మోహన్, జిల్లా సంఘర్షణ ప్రముఖ్ డా.సంతోష్ గౌడ్, స్వదేశీ కార్యకర్తలు ఆంజనేయులు, సాహిత్,మనీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 9న సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు

**సూర్య రెంజల్**

జులై 9న దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారని సమాచారాన్ని ముందస్తుగా మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందించినట్లు మధ్యాహ్న భోజన ఏజెన్సీ జిల్లా నాయకురాలు చామంతి లక్ష్మి తెలిపారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని విద్యాశాఖ మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ ఆంజనేయులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జులై 9న దేశవ్యాప్త సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులందరూ కూడా సమ్మెలో పాల్గొంటారని, ఆరోజు మధ్యాహ్న భోజనం బందు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని, కార్మికుల కనీస అవసరాలను తీర్చడం లేదంటూ వాపోయారు. గుడ్లకు అదనపు బడ్జెట్‌ను కేటాయించాలని, గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు సుమేద, నాగలక్ష్మి, శిరీషా, సాయవ్వ, అనిల్, జయమ్మ, సాయిలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక నాగేశ్వర ఆలయ ఆవరణలో ఉన్న సంతోషిమాత ఆలయ 40వ వార్షికోత్సవాలు శుక్రవారం



వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో హోమ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ప్రజాసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాల నిర్వహణ

**సూర్య రెంజల్**

వర్షాకాలంలో గ్రామాలలోని ప్రజలకు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకై ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డేను నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి రాజేంద్రరావు తెలిపారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంతో పాటు ఆయా



గ్రామాలలో ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఇంటి పరిసరాలలో ట్యాంకులు – కుందులులో ఉన్నటువంటి నీరును తీసివేయటం జరిగిందన్నారు. వర్షాకాలంలో ప్రతి శుక్రవారం రోజున నీరును మారుస్తూ పరిస్థితి ఉంటే రోగాల బారిన పడకుండా ఉంటారని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వర్షాకాలంలో గ్రామంలోని గుంతలు నీరు నిల్వ ఉండకుండా, మురికి కాలువలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగులను అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు

**సూర్య బోధన్ రూరల్**

హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషన్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడానికి బయలుదేరిన బోధన్, సాలూర మండలా



ల పంచాయతీ ఉద్యోగులు (కారోబరిలను) శ్రీనివాస్, సాగర్, నాగనాథ్, విజయ్, వీరేశంలను బోధన్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగి హున్సా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగస్తులకు రెగ్యులేషన్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తు చేయాలంటూ రైతుల ఆందోళన

**సూర్య రెంజల్**

మండలంలోని దూపల్లి శివారులో ఉన్నటు వంటి రైతుల బోరు మోటార్ల వద్ద ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తు చేయాలంటూ రైతులు ఆందోళన చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద అధికారుల ను కలిసి తమ



పంట పొలాలకు బోరు మోటర్లు నడవకుండా ఉంటున్నాయని, గత మూడు నెలల నుండి ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోయారు. స్థానిక లైన్మెన్, ఏఈలకు తెలిపిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారంటూ రైతులు తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రం వద్ద తనిఖీకి వచ్చిన ట్రాన్స్కో ఏడిఏ ప్రభాకర్‌కు రైతులు సమస్యను తెలిపారు. వెంటనే ఏఈతో ఏడిఏ మాట్లాడి రైతుల సమస్యను పరిష్కారం చేయాలని వారికి కావలసిన ట్రాన్స్ఫార్మర్లను రెండు రోజుల్లో అందించి, రైతుల సమస్యను పరిష్కారం చేయాలని ఏఈకి ఆదేశించారు. అధికారులను కలిసిన వారిలో లక్ష్మారెడ్డి, పోశెట్టి, లక్ష్మణ్, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు - మండల పిఆర్టియు నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయునికి పదవి విరమణ తప్పదని మండల పిఆర్టియు అధ్యక్షులు రమణ అన్నారు. శుక్రవారం రోజున బత్తిని మాధవి మధుకర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎస్సి వాడ జూన్ 30వ తేదీ వరకు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శుక్రవారం రోజు స్థానిక వివేకా ఒద కాలనీలోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి టిఆర్టి నాయకులు మండల పిఆర్టియు నాయకులు రూరల్ పిఆర్టియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానోపాధ్యాయుడు మధుకర్ కు ఘన సన్మానం చేశారు. బత్తినీ మధుకర్ Sir LFL Hm SC wada Kamareddyపదవి విరమణ మహోత్సవం అంగ రంగ వైభవంగా కొడుకుల కోడళ్ళు, మనుమలు మనుమరాళ్ళ, ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో Prtu Urban Kama reddyమండల శాఖ అధ్యక్షుడు రమణ, ప్రధాన కార్యదర్శి స్వామి, కామారెడ్డి Prtuరూరల్ శాఖ అధ్యక్షుడు హన్మండ్లు, ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, కామారెడ్డి PRTU అర్బన్ మండల కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పిఆర్టియు శాఖ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఉపాధ్యాయుడు పదవి విరమణ చేయక తప్పదని మధుకర్ తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో విద్యార్థులకు న్యాయం చేసి జీవితం సార్థకత చేసుకున్నాడని ఆయన కొనియాడారు. అంతేకాకుండా పాఠశాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునే విధంగా పాఠశాలను పూర్తిస్థాయిలో నవీనీకరణ చేసి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఎస్సీ వాడ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకర్ కె దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నీలం లింగం, రాష్ట్ర సహాధ్యక్షులు గోవర్ధన్, తుమ్మ రమేష్, మెరుగు అశోక్,శ్రీమతి అరుంధతి, సీనియర్ పి ఆర్ టి యు నాయకులు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జినీ కలసిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శ్యాం బాబు

**సూర్య ఇందూర్**



మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది ఎం. శ్యామ్ బాబు శుక్రవారం జిల్లా జడ్జి జీవియన్ భరత లక్ష్మీ నీ కలసి పుష్ప గుచ్చాలు అందజేసి తన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మంచిగా విధులను నిర్వర్తించి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. ఈ యనతో జిపి.అమిడాల సుదర్శన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు, సినియర్ న్యాయవాది జె.వెంకటేశ్వర్ పాల్గొన్నారు

## హెూం గార్డ్స్‌కు ఉలెన్ జాకెట్స్ అందజేత

**- పోలీస్ కమిషనర్**

**సూర్య మోపాల్,**



నిజామాబాద్ నగరంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు సీపీ సాయి చైతన్య ఉలెన్ జాకెట్స్ అందజేశారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో వీటిని అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వర్షకాలం రాబోయే చలి కాలంలో హెూం గార్డులకు ఉలెన్ జాకెట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సూచించారు. పోలీసులు వీటిని విధి నిర్వహణలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. నిజామాబాద్ మొత్తంగా 369 మంది హెూం గార్డులకు వీటిని అందజేశామని ఆయన పేర్కన్నారు. కార్యక్రమం లో హెూం గార్డ్ విభాగం ఇంచార్జ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ సతీష్, వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్ స్పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో నీటి కోసం కోటి తిప్పలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామ పరిధిలోని శుక్రవారం రోజున గురు రాఘవేంద్ర కాలనీలో వర్షాకాలంలోవింత చోటుచేసుకుంది. అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ పంచాయతీ సిబ్బంది నిర్వాహకం వల్ల అపార్ట్మెంట్లకు నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురైన కాలనీవాసులు ఖాళీ బిందెలతో ప్రదర్శన చేశారు. 2నెలల నుండి సిబ్బందికి తెలియజేసినప్పటికీ నామమాత్రంగానే స్పందిస్తున్నారే తప్ప నీటి కటకట ను తొలగించట్లేదని కాలనీ వాసులు వాపోయారు. కాలంలో నివాసం ఉంటున్న వివిధ రంగాలకు చెందిన ఉద్యో గస్తులకు, రోజూ వారి పని చేసుకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. వాటర్ ట్యాంక్ లో నీరు పుష్కలంగా ఉన్నా సిబ్బందికి నీళ్లు వదలకపోవడంతో అపార్ట్మెంట్లకు నీళ్లు రావట్లేదు. దీంతో కాలనీలో నివాసముంటున్న మహిళలు గృహిణిలు,గర్భిణీలు తీవ్ర తాగునీటి సమస్య ఎదుర్కొంటు న్నారని కాలనీవాసులు స్థానిక చిన్న మల్లారెడ్డి గ్రామపంచా యతీ కార్యదర్శి రాజేందర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై సమస్య లేకుండా ప్రతిరోజు నల్లనీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలపడంతో శాంతించారు.

## రోడ్లను ధ్వంసం చేస్తున్న కేజ్ వీల్ ట్రాక్టర్ లు

**... ధ్వంసం అవుతన్న రోడ్లు ... అధికారుల నియంత్రణ కరువు**

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు వేసుకున్నటువంటి రోడ్లపై కేజీ వీల్ ట్రాక్టర్లు ఇష్టరాజ్యంగా నడుపుతూ వెళ్లడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయలను మంజూరు చేస్తూ రోడ్లను ఏర్పాటు చేస్తే వాటిపై ట్రాక్టర్ల యజమానులు- డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నడపడంతో రోడ్లని పూర్తిగా ధ్వంసంనికి గురవుతున్నాయి. ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్ల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ట్రాక్టర్లు రవాణా నియంత్రణకు అదుపు లేకుండానే పోతుంది. గ్రామాలలోని రైతులు గత వారం రోజుల కిందట ఎమ్మెల్యే గారి దృష్టికి కూడా తీసుక వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారు స్థానిక రైతులతో మాట్లాడి శివారు ఉన్నటువంటి రైతులు కమిటీలను ఏర్పాటు చేసుకొని, నిఘా చేసి అధికారులకు సమాచారం అందించాలని తెలిపారని రైతులు అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో, మోటార్ వెహికల్ అధికారులతో పాటు మండల స్థాయి అధికారులతో కలిసి రోడ్లను ధ్వంసం కాకుండా ఉండేందుకై చర్యలు చేపట్టాలంటూ రైతులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- మండల ప్రత్యేక అధికారి అరుణ**

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారిని అరుణ అన్నారు. శుక్రవారం మహమ్మద్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు.ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతగా చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమెతోపాటు ఎంపీడీవో అనిత, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రేమ్ సింగ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలక, బలపాలు పంపిణీ...

**సూర్య -బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం రాంపూర్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు వ్యాపారవేత్త గాజుల రాజేశ్వర్ శుక్రవారం పలక బలపాలను పంపిణీ చేశారు. బాన్సువాడ పట్టణం కొయ్యగొట్ట సమీపంలోని రాజరాజేశ్వరి మోటార్ యజమాని గాజుల రాజేశ్వర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు పలక బలపాలను పంపిణీ చేసి కేంద్రంలో కావాల్సిన సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రానికి సహాయ సహకారాలు అందిస్తున్న రాజేశ్వర్ ను చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడి నిర్వాహకులు అభినందించారు.

## మండలంలో నేడు విద్యుత్ నిలిపివేత

**సూర్య రెంజల్ :**

మండలంలోని మండల కేంద్రంతోపాటు సాటాపూర్, బోర్గాం, వీరన్న గుట్ట గ్రామాలలో విద్యుత్ ను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏ ఈ తెలిపారు. శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్ స్టేషన్ లో భాగంగా విద్యుత్ను నిలిపివేయడం (బంద్ ) జరుగుతుందని ప్రజలు, రైతులు గమనించగలరని ట్రాన్స్కో అధికారులు తెలిపారు.

## ప్రజాస్వామ్య దేశంలో అదో చీకటి రోజు..

**సూర్య నవీపేట**



1975 జూన్ 25న దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య దేశంలో అదొక చీకటి రోజు అని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో గల నవోదయ జూనియర్ కళాశాలలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ. 1975 జూన్ 25న దివంగత నేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంలో అది ఒక చీకటి రోజు అని ఆయన అన్నారు. దేశం మొత్తం ఎమర్జెన్సీని విధించి నిర్బంధాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ప్రభుత్వాన్ని నడపాలని ఇందిరాగాంధీ ప్రయత్నం చేసిందని అన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ప్రశ్నించే గొంతుకలను అణిచి వేసి జైల్లో నిర్బంధించి కఠిన శిక్షలు విధించేందుకు ప్రయత్నాలు చేసిందన్నారు. సుమారు రెండు సంవత్సరాలు ఈ ఎమర్జెన్సీని కొనసాగించిందని. నాటి చీకటి రోజులను ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదని, దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలి అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా పాలన జరగాలనే ఉద్దేశంతో ఈ దేశం ముందుకు వెళుతుందన్నారు. కాబట్టి విద్యార్థులారా మీరందరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. జూన్ 25 సంవిధాన్ హత్య గావించినటువంటి రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, నాగభూషణ్, రాము, భాను గౌడ్ గోపాల్ రాజు వినయ్, కిరణ్, రమేష్, నర్సింలు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి కదిలిన విద్యుత్ యంత్రాంగం...!

**విరిగిన స్తంభంను తొలగించి నూతన స్తంభాన్ని సరిచేసిన విద్యుత్ సిబ్బంది**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామ పరిధిలోని అచ్చయ్య పల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు బెస్త సాయిలు పంట పొలంలో 40 రోజు లుగా విరిగిపడి ఉన్న విద్యుత్ స్తంభం కు సూర్య కథనం ద్వారా మోక్షం లభించింది సూర్య మేజర్ న్యూస్ లో వచ్చిన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో విరిగిన స్తంభాన్ని తొలగించి, కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటుచేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి విద్యుత్ డీఈ విజయ్ సారథి మాట్లాడుతూ గ్రామస్థుల ఫిర్యాదు మా దృష్టికి రాగానే వెంటనే సంబంధిత ఏఈ , సిబ్బందిని మాచాపూర్ లోని వ్యవసాయ భూమి వద్దకు పంపించి సత్వరమే కొత్త స్తంభం ఏర్పాటు చేయించారు. రైతుల పంటలకు ఎలాంటి అంతరాయం కలగకూడదనీ. విద్యుత్ సంబంధిత ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించేలా మా శాఖ అధికారులు కట్టుబడి ఉంటారని అన్నారు అని తెలిపారు.దీంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు రైతు సాయిలు మాట్లాడుతూ , భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రమేష్**

**సూర్య బాల్కొండ**




ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పూల కుండీలలో,కూలర్ డబ్బాలలో కానీ వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రమేష్ పేర్కొన్నారు.బాల్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు,ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి కాలువల వెంబడి తరచూ బ్లీచింగ్ పౌడర్ ను వేయాలన్నారు.మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశాలు ఉంటాయని చెప్పారు.. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వర్షాకాలంలో వచ్చే డయేరియా, డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు.. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్,ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, కిసాన్ నగర్ పిహెచ్సి వైద్యురాలు స్రవంతి,ఎంపీవో గంగా మోహన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయి,మిషన్ భగీరథ ఏఈ వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,హెచ్ఈవో వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీలో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి మిట్టపల్లి రిత్విక.

**సూర్య ఇందురు:02**

స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో 78వ సీనియర్ అక్విటిక్ నేషనల్ ఛాంపియన్షిప్ 2025. స్విమ్మింగ్ పోటీలు బీజు పట్నాయక్ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్, కలింగా స్టేడియం, భువనేశ్వర్, ఒడిశా రాష్ట్రం. లో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరిగినవి. ఈ జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలలో మన జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ లో ఓరా ఓరిగా సాగిన పోటీలో ఉత్తమమైన ప్రతిభ కనబరిచి 33.98 సెకండ్లలో పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచి ఆల్ ఇండియాలో బంగారు పతకము సాధించింది. ఈ పథకము సాధించిన మిట్టపల్లి రిత్విక మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి నుండి జాతీయస్థాయిలో బంగారు పథకం




సాధించినందుకు మన జిల్లా వాసిగా చాలా సంతోషంగా ఉందని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త , అభినందిస్తూ జూలై నెల 14వ తేదీ నుండి జర్మనీ దేశములో జరుగు వరల్డ్ యూనివర్సిటీ పోటీలో మన దేశం తరఫున పాల్గొంటున్న మిట్టపల్లి రిత్విక మరిన్ని విజయాలు సాధించి మన దేశానికి మరియు మన జిల్లాకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మరియు జిల్లా కోచ్ అయినా జి. మైపాల్ రెడ్డి , రిత్విక చిన్ననాటి నుండి ఎంతో పట్టుదలతో కష్టపడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదురైన తట్టుకొని ఈ గొప్ప విజయం సాధించి మన జిల్లాకు గొప్ప మొదటి జాతీయ స్థాయి బంగారు పతకము సాధించినందుకు రిత్వికాకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు అలాగే రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , కార్యదర్శి ఉమేష్ గారు, మరియు జిల్లా అధ్యక్షులు గడిల శ్రీరాములు గారు, కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి, వేణుగోపాల్, కైసర్, కర్ణాటక శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ముత్యాల శ్రీనివాస్, రాగిణి తదితరులు అభినందించారు

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు సీఎం ప్రజావాణి పిటిషన్ల పరిష్కారంలో తెలంగాణ డీజీపీ అభినందనలు

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా ప్రశంసా పత్రంఅదునకున్న అదనపు ఎస్పి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సీఎం ప్రజావాణి పిటిషన్ల పరిష్కారంలో కామారెడ్డి జిల్లా దరఖాస్తులు అందిన వెంటనే విచారణ చేసి రిపోర్ట్లు పంపడం జరిగింది. డీజీపీ కార్యాలయము నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నుండి ఒక్కటి కూడా పెండింగ్ లో లేకుండా సమర్ధవంతంగా పరిష్కరించడం ద్వారా జిల్లా పోలీస్ శాఖకు మంచి గుర్తింపు వచ్చింది. సందర్భంగా డీజీపీ డాక్టర్ జితేందర్ రెడ్డి జిల్లా నోడల్ అధికారి అయిన అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డికి ప్రశంసా పత్రం ద్వారా అభినందించడం జరిగింది. ప్రజావాణి పిటిషన్లను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడంలో పోలీస్ శాఖ తన ప్రతిబద్ధతను మరోసారి నిరూపించింది. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కే. నరసింహారెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను వేగంగా, నిష్పాక్షికంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ విభాగంపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరచడమే మా లక్ష్యం. ఈ విజయానికి కృషి చేసిన అన్ని స్థాయి పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర అభినందనలు తెలియజేసినారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపీడీవో నరేష్ లింగంపేట్**

**సూర్య, లింగంపేట్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎంపీడీవో నరేష్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రై డే ఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి ఉద్యోగులతో కలసి ఇంటింటికి తిరుగుతు ఇంటి పరిసరాల చుట్టు శుభ్రంగా ఉంచుకుంటు కుండీలు, పాత టైర్లలో నిల్వ నీరు ఉంచుకోవద్దని వారికి అవగాహన కల్పించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు,నర్సరీని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి ఇండ్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. వీరి వెంట ఏపిఎం చామంతుల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడీ టీచర్ హసీనా,ఆశ వర్కర్,రాజమణి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు

## బోధన్ డిపోనుండి నూతన ఎక్స్ప్రెస్ సర్వీసులు ప్రారంభం

**సూర్య బోధన్**

బోధన్ డిపో నుండి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ దిశగా నూతన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులు శుక్రవారం మధ్యా హ్నం ఒంటి గంటా 15 నిమిషాలకు డిపో మేనేజర్ ఘనంగా ప్రారంభిం చారు. ఎక్స్ప్రెస్ బస్సులు బోధన్ నుండి బయలుదేరి నిజామాబాద్, జగిత్యాల్, ధర్మపురి, మంచిర్యాల్ మీదుగా సాగి ఆసిఫాబాద్, కాగజ్నగర్ చేరుకుంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం వీటి గమ్యస్థానాలు ప్రజలకు సమయం, అందుబాటులో ప్రయాణ సౌలభ్యాన్ని కల్పించేలా ఏర్పాటుచే యబడ్డాయి. ప్రాంత ప్రజల నుండి ఈ కొత్త సర్వీసులపై సానుకూల స్పందన లభిస్తోంది.

## శ్రీనిధి, బ్యాంకు రుణాలను సక్రమంగా వసూలు చేయాలి

**సూర్య నాగిరెడ్డిపేట్**



స్త్రీ నిధి, వివిధ బ్యాంకుల ద్వారా మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను ఐకెపి సీసీలు సకాలంలో సక్రమంగా వసూలు చేయాలని జిల్లా అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సీసీలతో రుణాల రికవరీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి సీసీలతో హలో అంశాలపై చర్చించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రెండు జతల యూనిఫాంలు అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల ఏపీఎం జగదీష్ మొదటి విడతగా మండలంలోని ఆయా పాఠశాలలకు యూనిఫాంలు అందజేశామని ఆమెకు వివరణ ఇచ్చారు. మిగతా రెండవ జత పది రోజుల్లోపు అందజేయడం జరుగుతుందన్నారు. తర్వాత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సిసిల వారిగా శ్రీనిధి రికవరీ మరియు బ్యాంకు లీకేజీ అంశాలపై చర్చించి వారం రోజుల్లో ప్రగతి ఉండాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్, మండల సమైక్య అధ్యక్షురాలు బెస్త శాంత,ఏపిఎం జగదీష్ కుమార్, సీసీలు రమేష్,దత్తు,నారాయణ,రషీద్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని అభినందించిన డిఈఓ..

**సూర్య- నవీపేట్**

మండలంలో గల శివతాండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అభినందించారు. రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది మైసూర్ లో ఉంది మరియు ఇది దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పాండుచేరి అలాగే లక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతాల అవసరాలను తీరుస్తుంది. ఆర్ఐఈ అనేది ఉపాధ్యాయ విద్య కోసం ఒక ప్రాంతీయ వనరుల కేంద్రంగా పనిచేస్తుంది మరియు రాష్ట్రాల విధానాలను అమలు చేయడంలో సహాయపడుతుంది. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాల పర్యవేక్షణ మూల్యాంకనంలో సహాయపడుతుంది. ఆర్ఐఈ లకు అనుబంధంగా ప్రదర్శన బహుళార్ధక పాఠశాల కూడా ఉంది, ఇది ఉపాధ్యాయులను తయారు చేయడానికి ,పాఠశాల విద్యా ఉపాధ్యాయ విద్యలో వినూత్న పద్ధతులను ప్రయత్నించడానికి ఒక ప్రయోగశాలలగా పనిచేస్తుంది. ఇందులో తెలంగాణ నుండి 47 మంది ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన ముగ్గురిలో ఒకరు శివకుమార్. 30 రోజుల శిక్షణ ను విజయవంతంగా పూర్తి చేసి ఆంగ్ల భాషపై నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించడం అభినందనీయమని, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. ఈ శిక్షణ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా బోధించాలని కోరుతూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, అశోక్ నవీన్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి

**సూర్య నిజాంసాగర్**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అచ్చంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహ రెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో హరితహారం ప్లాంటేషన్ లో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరం చెట్లను పెంచాలని,.చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుంది అన్నారు. కాలుష్యం తగ్గుతుందన్నారు. చెట్లు కార్బన్డయాక్సైడ్ వాయును పీల్చుకొని స్వచ్ఛమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సొసైటీ ఉపాధ్యక్షులు గుమస్తా శ్రీనివాస్, సహకార సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్ లతోపాటు తదితరులు ఉన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - టీబీ ప్రపంచ ఆరోగ్య పర్యవేక్షకురాలు

**సూర్య- బిక్కనూర్**



దీర్ఘకాలిక వ్యాధులైన టీబీ, మధుమేహం, రక్త పోటు, హెచ్ఐవి వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, అనుమానం ఉన్న వారికి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించాలని టీబీ ప్రపంచ ఆరోగ్య కన్సల్టెంట్ డాక్టర్ స్నేహ శుక్ల చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని హరిజనవాడలో నిర్వహిస్తున్న సమగ్ర వ్యాధి నిర్ధారణ ప్రక్రియను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాధి నిర్ధారణ చేసిన వారి వివరాలను ట్యాబులో చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం వయసుతో తేడా లేకుండా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా టిబి రహిత దేశంగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీబీ నివారణ అధికారిని డాక్టర్ రాజేశ్వరి, జిల్లా అధికారిని రాధిక, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి చల్ల సుధాకర్, శ్యామ్, జిల్లా సూపర్వైజర్ శోభ, లింక్ వర్కర్ లావణ్య, మండల వైద్యాధికారి హేమీమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, కౌన్సిలర్ అనిల్, ఎల్ టి శృతి, నవీన్, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు మమత, రేణుక, భాగ్యలత, స్వప్న, హెల్త్ అసిస్టెంట్ సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## కస్తూర్బా బాలికల హాస్టల్ గదుల్లో దోమల బెడద

### వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నివారణకు దోమల స్ప్రే

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా బాలికల హాస్టల్లో ప్రతి గదిలో మరియు ఆవరణలో ఉన్నటువంటి అన్ని టాయిలెట్ గదులలో దోమలకు సంబందించిన స్ప్రే చేయడం జరిగింది. దోమలు రాకుండా దోమలు వాలకొండ ఉండడానికి స్ప్రే ఎంతగానో ఉపయోగపడుతుంది దోమల బెడద నివారణకు ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగిందని,ఈ కార్యక్రమంలో ఆఫీసర్ మోతిరం,సూపర్వైజర్ ఆకుల మారుతి స్వరూప సిస్టర్ శోభ,సాగరిక మరియు ప్రిన్సిపాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు..

### జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడుని

## పరామర్శించిన జాగృతి యువజన నాయకుడు

**సూర్య, లింగంపేట్**

కామారెడ్డి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సంజీవ్ ను శుక్రవారం తెలంగాణ జాగృతి యువజన రాష్ట్ర అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ పరామర్శించారు. లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన సంజీవ్ తండ్రి మామిడి సాయిలు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన సంజీవ్ కుటుంబాన్ని ధైర్యం చెప్పి ఓదార్చారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మేకల రాములు, నాయకులు సందీప్ గౌడ్,భాస్కర్,శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య, నవీన్,మద్దికుంట సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.